క్లుప్తంగా

నేటి నుంచి సదరం క్యాంపు

నర్సంపేట రూరల్ : ఈనెల 16 నుంచి 19 వరకు నర్సంపేటలోని జిల్లా ఆస్పత్రిలో సదరం క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్ తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈనెల 4లోపు మీ సేవాలో స్లాట్ బుక్ చేసుకున్న నర్సంపేట డివిజన్‌లోని దివ్యాంగులు మాత్రమే హాజరు కావాలని సూచించారు. అర్హులు సకాలంలో హాజరై అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పరీక్ష సామగ్రి పంపిణీ



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ టెన్త్ విద్యార్థులకు ఆ స్కూల్ చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి శుక్రవారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థుల ఎలాంటి ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాసి 10 జీపీఏ సాధించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జగదీశ్, కృష్ణమోహన్, రమేశ్, నవీన్, వల్ల వేణు, గణేశ్, బాలకృష్ణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వర్ధన్నపేట : విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో ల్యాబర్తి, ఉప్పరపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు నేడు (శనివారం) ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ ఏడీఈ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు ఎదురవకుండా ప్రతి నెలా మెయింటెనెన్స్ పనులు చేపడతామని పేర్కొన్నారు. అ సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపేయాల్సి వస్తుందని వివరించారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీసీ రుణాలు మంజూరు చేయాలి

చెన్నారావుపేట : బీసీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ బీసీ యువతకు రుణాలు మంజూరు చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు తండ రాజుగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడ్డారని తెలిపారు. రుణాలు అందించి ఉపాధి కల్పించే దిశగా చొరవ చూపాలని కోరారు.

నివాళి



నర్సంపేట : పట్టణంలోని 19వ వార్డు కాంగ్రెస్ నాయకుడు కొలువుల గోపీ తల్లి కోమల శుక్రవారం మృతి చెందగా ఆమె మృతదేహానికి టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గోపీని, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ పెండెం లక్ష్మి రామానంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్కల్‌చెడలో..

చెన్నారావుపేట : మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మూడు పూలు (65) శుక్రవారం మృతి చెందగా ఆయన మృతదేహానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని, నాయకులు బానోత్ వీరన్ననాయక్, స్వామి, సారయ్య, భద్రు, బాలు తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో పదో తరగతి కీలకం



పర్వతగిరి : జీవితంలో పదో తరగతి కీలకమని కల్లెడ ఆర్డీఎఫ్ హైస్కూల్ కరస్పాండెంట్ అశోకచారి తెలిపారు. మండలంలోని ఆ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రుల పాదాలను శుక్రవారం కడిగా పూలతో పూజించారు. అనంతరం పిల్లలను ఆశీర్వదించి హాల్ టికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అశోకచారి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కీర్తి ఇనుమడింపజేయాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉప ప్రధానోపాధ్యాయుడు మహేందర్, కోఆర్డినేటర్లు అనిల్, సంతోశ్, రమేశ్ పాల్గొన్నారు.

పశువుల సంరక్షణకు ప్రాధాన్యం

నర్సంపేట రూరల్ : ప్రభుత్వం, పశు వైద్యశాఖ పశువుల సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ ఏడీఏ బీఎస్.రెడ్డి తెలిపారు. మండలంలోని భాంజీపేట పశు వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకా వేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో, నర్సంపేటలోని 24 వార్డుల్లో ఈనెల 15 నుంచి ఏప్రిల్ 15 వరకు పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. పాడి రైతులు, పశు పోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాంజీపేట పశు వైద్యాధికారి విద్య, సిబ్బంది సత్యనారాయణ, మనోజ్, అన్వేశ్, మధుకర్, గోపాలమిత్ర పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట రూరల్:టీకా వేస్తున్న ఏడీఏ బీఎస్.రెడ్డి



సంగెం : టీకా వేస్తున్న పశు వైద్యాధికారి రాజు

సంగెం : మండలంలోని చింతలపల్లిలో పశువులకు పశు వైద్యాధికారి డాక్టర్ వి.రాజు టీకా వేసి మాట్లాడారు. వ్యాధికి చికిత్స కంటే నివారణ మేలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కళావతి, ఎంపీటీసీ బొమ్మ పావని, మాజీ ఉపసర్పంచ్ రాధిక పాల్గొన్నారు.

అప్రమత్తతతో ప్రమాదాల నివారణ

● ఫైర్ ఆఫీసర్ జయపాల్‌రెడ్డి

నర్సంపేట : అప్రమత్తంగా ఉండడం ద్వారా ప్రమాదాల నివారణకు బాటలు వేయొచ్చని స్థానిక ఫైర్ ఆఫీసర్ జయపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో 'విపత్తు నిర్వహణ–స్పందన'పై శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రమాదాలు ఎన్ని రకాలుగా సంభవిస్తాయి, ఏయే ప్రమాదం సంభవించినప్పుడు ఏయే పరికరాలను ఉపయోగిస్తారు, ఎలా ఉపయోగిస్తారో ప్రయోగాత్మకంగా వివరించారు. అగ్నిమాపక వాహనంలోని పరికరాలన్నింటినీ ప్రదర్శించి ఒక్కో దాని గురించి అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. విపత్తులు సంభవించినప్పుడు వలంటీర్లు ఎలా రక్షణ పొందాలి, ఏ విధంగా స్పందించి ఇతరులను కాపాడాలి, తదితర అంశాల అవగాహన పెంచేలా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఎన్‌ఎస్‌ఎస్ పీఓలు రాకేశ్, అశోక్, అగ్నిమాపక సిబ్బంది, అధ్యాపకులు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు వివరిస్తున్న ఫైర్ సిబ్బంది

ఇష్టపడి చదివితే మెరుగైన ఫలితాలు



నల్లబెల్లి : ఉపాధ్యాయులతో విద్యార్థులు

నల్లబెల్లి : విద్యార్థులు ఇష్టపడి చదివితే పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించగలరని మండలంలోని రంగాపురం గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఆ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్, శ్రీనివాస్, మహిపాల్, రవూఫ్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం గారె కృష్ణమూర్తి మాట్లాడారు. విద్యార్థులు 10 జీపీఏ సాధించడంలో తీసుకోవాల్సిన మెళకువలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన హెచ్‌ఎంలు రావుల భాస్కర్‌రావు, ఆజ్మీరా ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు పద్మావతి, సునీత, శర్మ, ప్రవీణ్‌రెడ్డి, రోజారాణి, రోహిణీదేవి, మమత, ప్రభాకర్, దేవేందర్, నవమణి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తిలో..



నర్సంపేట : ఉదయశ్రీ స్కూల్‌లో..

ఉదయశ్రీ స్కూల్‌లో..

నర్సంపేట : పట్టణంలోని ఉదయశ్రీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించగా హెచ్‌ఎం అనిత జగదీశ్వర్ మాట్లాడారు. ప్రణాళికాయుతంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. పూర్వ విద్యార్థులు వి.సంపత్, పి.నాగు, పి.సృజన, పి.నర్సింహారెడ్డి కె.ప్రశాంత్, అనూప్‌కుమార్ విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సన్మానం



నల్లబెల్లి : సమ్మక్క–సారలమ్మ ఆలయ ట్రస్ట్ చైర్మన్ లచ్చు పటేల్‌ను మండలంలోని రుద్రగూడెంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు అంబరగొండ రాజు, అనంతుల రాజ్‌కుమార్, చోటూ, హింగె రమేశ్, మైలగాని భాస్కర్, ఆగబోయిన సురేందర్, కుంజ నాగభూషణ్ పాల్గొన్నారు.

ఎంపీడీఓకు..



ఖానాపురం : ఎంపీడీఓగా పని చేసి బదిలీ అయిన సుమనవాణిని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు మాట్లాడారు. ఎంపీడీఓగా సుమనవాణి ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వర్తించారని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈగల భారతి, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి, ఎంపీటీసీలు బిక్కి లింగమ్మ, సుభాన్ బీ, కవిత, భారతి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి..



నల్లబెల్లి : మండలంలోని ముచ్చింపుల తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న కొలిపాక సంగీతను పీఆర్టీయూ జిల్లా అధ్యక్షురాలిగా ఎంపికైన సందర్భంగా ఏబీఎస్‌ఎఫ్, గిరిజన, బీసీ సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజేత, పంచాయతీ కార్యదర్శి అనిల్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, పద్మజరాణి, అంగన్‌వాడీ టీచర్ రాజమ్మ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం



నెక్కొండ: రోడ్డు పనులను ప్రారంభిస్తున్న రంజిత్‌రెడ్డి



సంగెం : కాల్వ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ

● టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వెంకటాపురం, అప్పల్‌రావుపేట గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంజూరు చేసిన నియోజకవర్గ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులతో మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డి, నాయకులు కుసుమ చెన్నకేశవులు, మచ్చ వీరన్న, ఊడ్గుల అశోక్, తిప్పని రమేశ్, హరికృష్ణ, ఆడెపు శ్రీనివాస్, వంగాల బాబు, సుంకరి వాసుదేవ్, సురేశ్, నరేందర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

సైడ్‌కాల్వ నిర్మాణ పనులు ప్రారంభం

సంగెం : మండల కేంద్రంలో సైడ్‌కాల్వ నిర్మాణ పనులను ఎంపీపీ కళావతి ప్రారంభించి మాట్లాడారు. బిట్ల సత్యనారాయణ రైస్ మిల్లు నుంచి బెల్లంకొండ రామస్వామి ఇంటి వరకు మండల ప్రజాపరిషత్ నిధులతో సైడ్‌కాల్వ నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ పులి వీరస్వామి, మాజీ సర్పంచ్ గుండేటి బాబు, నాయకులు మెట్టుపల్లి రమేశ్, ఆగపాటి రాజు, కోడూరి సదయ్య, కక్కెర్ల శరత్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి

సంగెం : మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని ఎంపీపీ కళావతి ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని శాంతి మండల సమాఖ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆడపిల్లలే సృష్టికి మూలమని చెప్పారు. ఆడపిల్లలను పుట్టనివ్వాలని, ఎదగనివ్వాలని, వారి ప్రగతికి సహకరించాలని తెలిపారు. మహిళలందరూ ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. రుణాలను సకాలంలో తిరిగి చెల్లించి తోటి మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. గ్రామైక్య సంఘాల్లో పని చేస్తున్న సహాయకులకు, గ్రామ సంఘాలకు బహుమతులు అందజేశారు. తొలుత సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, యూనియన్ బ్యాంక్ మేనేజర్ అనిల్, మండల సమాఖ్య కార్యదర్శి రాజమణి, కోశాధికారి రేణుక, నాయకులు సంధ్యారాణి, ఉమారాణి, ఏపీఎం కిషన్ పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



నర్సంపేట : క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

నర్సంపేట : పద్మశాలీ కార్పొరేషన్ ఏర్పాటు నేపథ్యంలో పద్మశాలీ సంఘం నర్సంపేట కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పెండెం శివానంద్ మాట్లాడారు. పద్మశాలీ కార్పొరేషన్ ఏర్పాటుతో అసంఘటిత, సంఘటిత కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బాల్నె బాగ్‌లింగం, అందె వెంకటేశ్వర్లు, రచ్చ శ్రీనివాస్, గాజుల రమేశ్, మార్కండేయ కాలనీ కార్యదర్శి బాల్నె సుభాష్, కూచన రవీందర్, మనోహర్, టాకా రాజు, చిందం ప్రశాంత్, జడల శ్రీనివాస్, సామల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



పర్వతగిరిలో..

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

పర్వతగిరి : ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపిన సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు దారం పూర్ణచందర్ మాట్లాడారు. ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పుల్లూరి భిక్షపతి, దారం రాము, సుబ్రహ్మణ్యం, దారం సోమనాథం, దొడ్డ రమేశ్, ప్రసాద్, దారం కృష్ణమూర్తి, దారం సోమనాథం, దర్శిని యాకాంబ్రం, సంతోశ్, రవి, సత్యనారాయణ, దొడ్డ లక్ష్మినారాయణ, ఈగ శ్రీను, దేశీరాం, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



పర్వతగిరి : మండలంలోని వడ్లకొండలోని రంగనాయకులస్వామి గుట్ట ప్రాంగణంలో చేపట్టిన శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన రావుల యాకలక్ష్మి శుక్రవారం రూ.10 వేల 116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

'డ్రంకెన్ డ్రైవ్'లో రిమాండ్

చెన్నారావుపేట : డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరిని రిమాండ్‌కు తరలించడంతోపాటు ఐదుగురికి జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఎస్సై అరుణ్‌కుమార్ కథనం ప్రకారం.. గీతాంజలి స్కూల్ బస్సు డ్రైవర్ కుమారస్వామి ఈనెల 13న మద్యం మత్తులో స్కూల్ బస్సు నడుపుతూ ఓ ఇంటిని ఢీకొట్టాడు. ఈ క్రమంలో పోలీసులు అతడికి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించి కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా కుమారస్వామికి న్యాయమూర్తి రెండ్రోజుల జైలు శిక్షతోపాటు రూ500 జరిమానా విధించారు. అలాగే మద్యం మత్తులో వాహనాలు నడిపిన మరో ఐదుగురికి రూ.6 వేల జరిమానా విధించారు.

రాజరాజేశ్వరుడికి నాగపడిగ బహూకరణ

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద శివారులోని ఆకేరు వాగు ఒడ్డున ఉన్న శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయానికి ఇల్లందకు చెందిన గొడిశాల సంధ్యారాణి–సురేందర్ దంపతులు శుక్రవారం రూ.50 వేల విలువైన పంచలోహ నాగపడిగను బహూకరించారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్ఛారణల నడుమ నాగపడిగను శివలింగానికి అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంధ్యారాణి దంపతులకు ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ధర్మకర్తలు దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గొడిశాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



నాగపడిగను అలంకరించి పూజ చేస్తున్న దాత

'రెడ్డి కార్పొరేషన్' అభినందనీయం



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షురాలు ఊర్మిళాదేవి

నర్సంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రెడ్డి మహిళా పరపతి సంఘం అధ్యక్షురాలు ఎర్ర ఊర్మిళాదేవి తెలిపారు. పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పేద రెడ్డి కులస్తుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కార్పొరేషన్ ఉపకరించాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి గోలి సువర్ణ, కోశాధికారి మోతె అరుణ, కార్యవర్గ సభ్యులు బొద్దిరెడ్డి హైమావతి, బుర్ర నర్మద, అడ్డూరి సరోజన, బీరం జ్యోతి, గంట గీత, దుబ్బాక కల్పన, బైరెడ్డి హైమావతి, వర్దం వనజ, తుమ్మ అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

అవగాహనే 'పోషణ పక్వాడ్' లక్ష్యం



సన్నూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు

రాయపర్తి : పౌష్టికాహారంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, సత్యవతి, మాధవీలత తెలిపారు. మండలంలోని కొత్తూరు, సన్నూరు, కాట్రపల్లి, రావులతండా తదితర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని చిన్నారులు, తల్లులు వినియోగించుకోవాలని సూచించారు.

అప్‌సెట్ ప్రైజ్ రాక వేలం వాయిదా




నెక్కొండ : వేలం నిర్వహిస్తున్న ఈఓ సదానందం

నెక్కొండ : నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అంగడి (వారాంతపు సంత) వేలాన్ని ఈనెల 19కి వాయిదా వేసినట్లు ఎంపీఓ సునీల్‌కుమార్, ఈఓ సదానందం తెలిపారు. మేకలు–గొర్రెల, తైబజారు (గంప చీటీ)లకు 2024–25 సంవత్సరానికి గాను పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం వేలం నిర్వహించారు. కాగా మేకలు–గొర్రెలకు గతంలో రూ.36 లక్షల రూపాయలు ఉండగా గుత్తేదారులు రూ.8 లక్షలకు, తైబజారుకు రూ.7 లక్షలకు గాను రూ.1.20 లక్షలు మాత్రమే పాటపాడారు. దీంతో ప్రభుత్వ అప్‌సెట్ ప్రైజ్ కంటే తక్కువగా పాటలు నమోదు కావడంతో ప్రభుత్వ నిబంధనల మేరకు వాయిదా వేసినట్లు ఎంపీఓ సునీల్‌కుమార్, ఈఓ సదానందం చెప్పారు. మళ్లీ ఈనెల 19న ఉయదం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు.

రాయపర్తిలో..

రాయపర్తి : స్థానిక అంగడి (సంత)కు స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన వేలం నిర్వహించగా నర్సంపేటకు చెందిన పి.ప్రభాకర్ రూ.4.03 లక్షలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఐత రాంచందర్, ఎంపీఓ రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి అశోక్, కారోబార్ రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మెపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మధు



నర్సంపేట రూరల్ : ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నర్సంపేట మండలంలోని కమ్మపల్లికి చెందిన మధును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ చేతులు మీదుగా మధుకు నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. అనంతరం మధు మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శ పెండ్యాల కృష్ణ, డివిజన్ నాయకులు పిట్టల కుమారస్వామి, నగేశ్, అశోక్ పాల్గొన్నారు.

ఎంహెచ్‌డీ కార్యవర్గం ఎన్నిక



నియామాక పత్రం అందిస్తున్న ప్రదీప్

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లిలో మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్‌డీ) మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జన్ను గోవర్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాడేటి వినోద్, ప్రధాన కార్యదర్శిగా ఎర్రోల్ల సుధాకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్యవర్గానికి జిల్లా అధ్యక్షుడు గనిపాక ప్రదీప్ నియామక పత్రం అందజేసి మాట్లాడారు. మాదిగ హక్కులు, ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం నిరంతరం పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు జన్ను సతీశ్, బైరపాక సురేశ్, పరికి రాజు, జన్ను చేరాలు, ప్రశాంత్, మనుబోతుల శివకుమార్ పాల్గొన్నారు.